# బెల్లీబాయ్స్

తిరుమలశ్రీ



ఢిల్లీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డి.జి.పి.) జారీ చేసిన ఆర్డర్ సూటిగా వచ్చి పోలీసుల బొజ్జలకు తగలడంతో రాజధాని పోలీస్ వర్గాలలో గొప్ప సంచలనం రేగింది. అది వారి పొట్టల్ని కొట్టే ప్రమాదముంది మరి!

"ఆ మధ్య ఢిల్లీ పోలీసుల బొజ్జలు వినాయకుడి బొజ్జ సైజుని మించిపోతున్నాయనీ... తక్షణమే వాటిని ట్రిమ్ చేయకపోయినట్టయితే కంపల్సరీ రిటైర్‌మెంట్ తప్పదనీను' – ఆ ఆర్డర్ సారాంశం.

ఢిల్లీ పోలీస్‌మెన్స్ ఎసోసియేషన్ (డి.పి.ఎ) అత్యవసర సమావేశం జరిపింది. డి.జి.పి. ఇష్యూ చేసిన డైరెక్టివ్ మొత్తం పోలీస్ డిపార్ట్‌మెంటుకే గొడ్డలిపెట్టయినా, ఇమ్మిడియట్ డేంజర్ బొజ్జలున్న వారికే కనుక అప్పటికప్పుడే బొజ్జలున్న పోలీస్‌లందరూ చేరి డి.పి.ఎ.కి అనుబంధంగా 'బెల్లీ బాయ్స్ ఎసోసియేషన్' (బి.బి.ఎ.)ని ఫార్మ్ చేసేసారు. బి.బి.ఎ. వెంటనే డి.జి.పితో చర్చలు

జరపాలనీ, ఆ ఆర్డర్ వాపస్ చేసుకునేందుకు ఒత్తిడి తేవాలనీ తీర్మానింపబడింది. ఆ సందర్భంగా డి.పి.ఎ., బి.బి.ఎ.కి పూర్తి మద్దతు ఇవ్వాలని కూడా నిశ్చయింపబడింది.

ఆ రోజు డి.జి.పి.తో చర్చల నిమిత్తం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని కాన్ఫరెన్స్ రూంలో సమావేశమయింది బి.బి.ఎ. ఎగ్జిక్యూటివ్ బాడీ, డి.జి.పి. వచ్చేలోపున సభ్యులు నడుమ చర్చ రేగింది.

"షుడ్ వియ్ టేక్ దిస్ లయింగ్ లో ఆన్ అవర్ బెల్లీస్?" అంటూ ఆవేశంగా ప్రశ్నించాడు ఓ సభ్యుడు.

"ఇంతటి అవమానాన్ని కడుపులో దాచుకుని వూరుకోలేం. మన బాన పొట్టల్లో చోటున్నా సరే!" అన్నాడు జనరల్ సెక్రటరీ.

"బొజ్జలున్న వారికి వి.ఆర్.ఎస్. ఇచ్చి, లేనివారిని బెల్లీ క్లినిక్‌కి పంపుతుందట డిపార్ట్‌మెంట్" అన్నాడు ప్రెసిడెంట్.

"ఇంకా క్లినిక్ ఎందుకూ? రోజూ మనం చేసే డ్రిల్లు సరిపోదటనా?" అన్నారెవరో.

ప్రెసిడెంట్ నవ్వి, "నిజమా? లెటజ్ బీ ఆనెస్ట్. మనం రెగ్యులర్ డ్రిల్‌కి ఎటెండయ్యి ఎన్నాళ్ళయింది? ప్రస్తుతం మనం చేస్తున్నది డ్రిల్లు కాదు - పొలిటికల్ బాస్‌ల ట్యూన్స్‌కి డాన్స్! కాదంటారా?" అన్నాడు.

కిక్కురుమనలేదెవరూను.

"బొజ్జ పెంచడం మన జన్మహక్కు. కాదంటానికి డిపార్ట్‌మెంట్ ఎవరు?" అన్నాడు మరో సభ్యుడు హాటీగా.

"ఎస్, ఎస్..." అంటూ కోరస్‌గా వంత పాడారంతా.

"ప్లీజ్ కూల్‌డౌన్... బొజ్జలతో కాక బుర్రలతో ఆలోచించి సామరస్యంగా పరిష్కరించుకోవలసిన సమస్య ఇది" అన్నాడు ప్రెసిడెంట్ వారిని శాంతింపజేస్తూ.

ఆర్డర్ని ఉపసంహరించుకోవడానికి డి.జి.పి. ఒప్పుకోకపోతే ఏం చేయాలన్న ప్రశ్న ఉదయించింది. ధర్నాలు చేయాలని ఒకరూ, సమ్మె చేయాలని మరొకరు అన్నారు.

"ధర్నాలు పాతబడిపోయాయి. సమ్మెకు దిగితే సి.ఆర్.పి.ఎఫ్ నో, ఆర్మీనో తీసుకొచ్చి మనల్ని వాయించేస్తుంది ప్రభుత్వం" అన్నాడు వైస్ ప్రెసిడెంట్ పెదవి విరుస్తూ.

"ప్రొటెస్ట్‌గా పోలీసులందరూ పూకుమ్మడిగా బొజ్జలు పెంచేస్తే సరి!" అన్నారెవరో.

"నాట్ ఎ బ్యాడ్ ఐడియా. కాని, ఓవర్ నైట్ పెంచడానికి గెడ్డం కాదు గదా- బొజ్జ!" అన్నాడు ప్రెసిడెంట్.

అంతలో డి.జి.పి. ప్రవేశించడంతో లేచి విష్ చేసారంతా. యాభై అయిదేళ్ళుంటాయ తనికి. ఎర్రగా, ఎత్తుగా ఉంటాడు. చిరుబొజ్జ అలవోకగా తొంగిచూస్తోంది... డి.జి.పి.తో పాటు అతనికి ఎటాచ్ చేయబడిన ఎ.సి.పి. కూడా వచ్చాడు. కుర్ర సర్దార్జీ అతను. డి.జి.పి. ఆసనానికి వెనుక ఎటెన్షన్లో నిలుచున్నాడు బాడీగార్డులా.

కుశల ప్రశ్నల అనంతరం అసలు విషయానికి వచ్చారంతా.

"సార్! బెల్లీస్ గురించి తమరు జారీ చేసిన ఆర్డర్ పోలీసుల పొట్టల్ని కొడుతుంది" అంటూ ఆరంభించాడు బి.బి.ఎ. ప్రెసిడెంట్.


"బొజ్జ పెంచడం వన్స్ రైట్ సార్!" అన్నాడు జనరల్ సెక్రెట్రీ.

"రైట్ ఈజ్ నాట్ మైట్, మాన్. రేవర్ ఇటీజ్ ద అదర్ వే ఎబౌట్!" అన్నాడు డి.జి.పి. కూల్‌గా.

"బొజ్జలు హానిరాహితం" అన్నాడు వైస్ ప్రెసిడెంట్.

"కాని, పోలీస్ ఇమేజ్‌ని డామేజ్ చేస్తాయి" అన్నాడు డి.జి.పి. "పైగా బొజ్జలు పోలీసులకు పెద్ద లక్జరీ కూడాను!"

"బొజ్జ పెరక్కుండా జాగ్రత్త పడొచ్చుగాని, ఉన్న బొజ్జ ఎలా పోతుంది సార్? బొజ్జలున్న



వారిని కంపల్సరీగా రిటైర్ చేస్తాననడం అన్యాయం!" అన్నాడు ప్రెసిడెంట్.

ఓ క్షణం ఆ కమిటీని నిశితంగా వీక్షించాడు డి.జి.పి. "ఇది హోం మినిస్టర్ ఆదేశం! నో వే ఔట్" అన్నాడు కూల్‌గా.

"బొజ్జలు అన్ని రంగాల్లోనూ వుండగా హెచ్.ఎమ్. కేవలం పోలీస్ బెల్లీస్‌నే సింగిల్ ఔట్ చేయడం అక్రమం!" అన్నారు మెంబర్సంతా ఏకకంఠంగా.


"దీని వెనుకనున్న ఉదంతం ఆలకిస్తే హోం మినిస్టర్ని తప్పుపట్టరు మీరు" అన్నాడు డి.జి.పి.

ఆ మధ్య ఓ ఫారిన్ డిగ్నిటరీ రాజధానిని సందర్శించడం జరిగింది. ఆయన తిరిగి వెళుతూ హోం మినిస్టర్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన పలుకులు హోం మినిస్టర్ వదనాన్ని ఎర్రబరచింది. ఆనందంతో కాదు అవమానంతో!

"ఐ లైక్ ద సెన్సాఫ్ డ్యూటీ ఆఫ్ యువర్ పోలీస్ ఫోర్స్, మిస్టర్ హోం మినిస్టర్! సో మెనీ ప్రెగ్నెంట్ పోలీస్ వుమెన్.... నెలలు నిండినా

## అది గుర్తుకొస్తే...అమ్మో!

ప్రౌఢ పరువాలు ఆరబోయడానికి సై అంటున్న భామ అభినయశ్రీ ఓ సంఘటన గుర్తొస్తే మాత్రం ఒణుకొచ్చేస్తుందట. ఇటీవల ఓ తమిళ సినిమా పాటలో నటిస్తున్న సమయంలో ఓ ప్రమాదం జరిగిందట. సర్కస్‌వాళ్ళు నిప్పుల రింగులో నుంచి దూకే సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. అదే సమయంలో అభినయశ్రీ కూడా రింగులో నుంచి దూకాలి. కానీ ప్రమాదవశాత్తూ ఆ ఫీట్ చేసేటప్పుడు అభినయశ్రీ వస్త్రాలకి నిప్పు అంటుకుంది. తరువాత యూనిట్ సభ్యులు తంటాలు పడి నిప్పులార్పేశారట.



# దేవుని వద్దకు దారి

మందిరాలకు వెళ్ళకు
విగ్రహాలలో కూరుకుపోతావ్
పుస్తకాలని నమ్మకు
అందులోని సత్యాలు
మాసిపోయాయి
పురోహితుల్ని కలవొద్దు
మధ్యస్థులు బేరం పెడతారు
సంఘాలలో యిరుక్కోకు
అవి హింసలకు పంటపొలాలు
శరీరాన్ని గమనించు
అది పగులుతూనే ఉంది
భయాన్ని దూరం చెయ్యి
నీతి బోధ నిన్ను పిరికిగా
మారుస్తుంది.
ఆప్యాయత అడ్డుగాదు
జాగ్రత్తగా ప్రయోగిస్తే-
ప్రేమ,
మానవులకు పరిమితం చెయ్యక.
దారిద్ర్యం కూడా ఐశ్వర్యమే
ఎవరో నీపై రుద్దినది కాకపోతే
గాలిని అడ్డకు
గాలించకు కారణం
కొండలొద్దు ధ్యానానికి
ఉండాలి పచ్చిక ఒకటి
విను, వానని, నదులని
పిట్టలని చెవులప్పగించి.
మరువకు మేలుకొల్పిన సూర్యుని,
వెన్నెల్లో నిదురించినా...
ఒంటరితనాన్ని శపించకు
ఒంటరి దానిలో దాగి ఉంది
విశాల ప్రపంచం.
మౌనమే ఒక కీర్తన
శూన్యమే నిండుతనం.

*మళయాల మూలం : కె. సచ్చిదానందన్*

*తెలుగుసేత : ఎల్.ఆర్. స్వామి*

ఏమాత్రం అలసట చూపకుండా న్యూఢిల్లీ లాంటి మహానగరంలో ట్రాఫిక్‌ని కంట్రోల్ చేయడం రియల్లీ మార్వెలెస్!" అన్నాడాయన.

మింగలేక, కక్కలేక ఓ వెర్రి నవ్వు నవ్వారు హోంమినిస్టర్, వాళ్లు ప్రెగ్నెంట్ విమెన్ కాదనీ, విచ్చలవిడిగా బొజ్జలు పెంచుకున్న పోలీస్‌మెన్ అనీ చెప్పలేక ఎంబరాస్‌మెంట్ ఫీలయ్యారు. దాని ఫలితమే ఆ 'షేపప్ అర్ షిప్పవుట్' ఆర్డర్....

బి.బి.ఎ. కమిటీ సభ్యుల ముఖాలను జాగ్రత్తగా పరిశీలించాడు డి.జి.పి. వారి ముఖాలలో మచ్చుకైనా నెత్తురు చుక్క కనిపించలేదు.

"కానీ, సార్...." అంటూ ఏదో అనబోయాడు ప్రెసిడెంట్.

"కానీలకూ, ఏకాణీలకూ తావులేదిక్కడ" కటువుగా అన్నాడు డి.జి.పి. "కేవలం సాను భూతితో మూణ్ణెల్లు గడువిస్తున్నాను మీకు. కట్ యువర్ వెయిస్ట్ లైన్ విదౌట్ వేస్టింగ్ టైమ్. బొజ్జో, ఉజ్జోగమో - చాయిస్ ఈజ్ యువర్స్!"

ఆపైన నోరెత్తే ధైర్యం లేకపోయిం దెవరికీను. తమ అర్జీని, ఎసోషియన్ రిజల్యూషన్‌నీ డి.జి.పి.కి సమర్పించుకుని, ఆయన వద్ద సెలవు తీసుకుని హడావిడిగా నిష్క్రమించారంతా.

ప్రొసీడింగ్స్‌ని ఆసక్తితో గమనిస్తున్న ఎ.సి.పి.కి తన బాస్ ఎసోసియేషన్ని హ్యాండిల్ చేసిన తీరు అద్భుతంగా అనిపించింది. అతన్ని అభినందించి మెప్పు పొందాలనుకున్నాడు.

"వండర్‌ఫుల్, సార్! ఎసోసియేషన్ హెవీ వెయిట్స్‌ని అంత లైట్‌గా డిస్మిస్ చేసేసారు" అన్నాడు.

"థాంక్స్" అన్నాడు డి.జి.పి.

అంతటితో ఆగకుండా, "తొంగిచూస్తున్న మీ చిరుబొజ్జను ఎత్తి చూపే గట్స్ ఒక్కరికీ లేకపోయాయి!" అన్నాడు ఎసిపి మళ్ళీ.

డి.జి.పి.కి సర్రున కోపం వచ్చేసింది. "షటప్, యూ బ్లడీ ఫూల్! నీకు బుర్ర లేదు!" అంటూ అరిచాడు.

ఎ.సి.పి. వెంటనే ఎటెన్షన్‌లోకి వచ్చేసి శాల్యూట్ చేసాడు.

"ఎస్సార్. అందుకే పోలీసునయ్యాను సార్!" అన్నాడు సిన్సియర్‌గా.

డి.జి.పి. గతుక్కుమని, "ఓ.కే., ఓ.కే" అన్నాడు.

బి.బి.ఎ. వెళ్లగానే ఢిల్లీ క్రిమినల్స్ ఎసోసియేషన్ డి.జి.పి.ని కలుసుకుంది.

ఆ డెలిగేషన్ మెంబర్స్‌ని డి.జి.పి.కి పరిచయం చేసాడు. దాని లీడర్... ఒకరు అండర్ వరల్డ్ ప్రతినిధి అయితే, ఇంకొకరు బందిపోటు దొంగల ప్రతినిధి. హంతకుల ప్రతినిధీ, బ్యాంక్ రాబర్స్ ప్రతినిధులతోపాటు చిల్లర దొంగలు, పిక్‌పాకెట్స్ యొక్క ప్రతినిధులు కూడా ఉన్నారందులో.

'ఎ కలర్‌ఫుల్ రిప్రజెంటేషన్ ఇన్‌డీడ్!' అనుకున్నాడు డి.జి.పి.

"సార్! ఢిల్లీ పోలీస్‌కి మోరల్ సపోర్ట్ ఇవ్వడానికొచ్చాం మేము" అన్నాడు లీడర్. "హోం మినిస్టర్ ఆదేశం పోలీసుల బొజ్జలకు బెజ్జాలు పెట్టడం మేం సహించలేం!"

డి.జి.పి. విస్తుపోయాడు. 'పోయి పోయి పోలీసులకు క్రిమినల్స్ మద్దతా!' అనుకుని.

ఆయన ఆలోచనల్ని చదివినట్టు, "ఎంతైనా మాకూ, మీ డిపార్ట్‌మెంటుకీ ఉండే అనుబంధాన్ని ఎవరు కాదనగలరు సార్?" అన్నాడు లీడర్ సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ. "తమ ఆర్డర్ని తక్షణమే వాపసు తీసుకోవలసిందిగా మా ఎసోసియేషన్ అర్థిస్తోంది".

"లేకుంటే-?" సూటిగా ప్రశ్నించాడు డి.జి.పి.

"మా ఎసోసియేషన్ రాజధాని అంతటా ధర్నాలు నిర్వహిస్తుంది. సమ్మెలు చేస్తుంది".

"అవసరమైతే పోలీసుల ఎజిటేషన్ని ఫైనాన్స్ చేయడానిక్కూడా వెనుకాడం" అన్నాడు అండర్ వరల్డ్ ప్రతినిధి.

"నో, నో. మీరు సమ్మెలకు పూనుకోవద్దు" అన్నాడు డి.జి.పి. వెంటనే. "ఓ.కే, గైస్! ఐ షల్ సీ వాట్ కుడ్ బి డన్.... మా డిపార్ట్‌మెంటుకి మీ సహాయ సహకారాలు ఎంతైనా అవసరం. థాంక్స్ ఫర్ కమింగ్".

తమ ఎసోసియేషన్ ఎమర్జెన్సీ మీటింగ్‌లో పాస్ చేసిన 'తీర్మానాన్ని', తమ నివేదికను డి.జి.పి.కి సమర్పించుకుని నిష్క్రమించింది డెలిగేషన్.

అ 'డ్రామా' అంతా కుతూహలంతో గమనిస్తున్న ఎసి.పి.కి 'యమ' ఆశ్చర్యం వేసింది. ఆపుకోలేక, "నేరస్తులంతా సమ్మె చేస్తే సొసైటీకి మంచిదే కద్సార్? వాళ్లనెందుకు డిస్కరేజ్ చేసారు మీరు?" అనడిగాడు బాస్‌ని.

డి.జి.పి. చిరాగ్గా అతని వంక చూసి, "షటప్. యూ బ్లడీ ఫూల్! నీకు బుర్ర లేదు!" అంటూ అరిచాడు.

ఎ.సి.పి. ఎటంషన్‌లోకి వచ్చేసి శాల్యూట్ చేసాడు. "ఎస్సార్! అందుకే పోలీస్‌నయ్యాను సార్!" అన్నాడు సిన్సియర్‌గా.

"ఓకె, ఓకె!" అన్నాడు డి.జి.పి. ఇంపేషెంట్‌గా. "నీ సందేహానికి జవాబు విను. మన డిపార్ట్‌మెంట్ ఉనికి నేరస్తుల ఉనికితో ముడిపడి ఉందని మరిచిపోకూడదు. నేరాలే లేకపోతే పోలీస్ ఎందుకు? నేరస్తులు సమ్మె చేస్తే మనకు పని ఉండదు. మన డిపార్ట్‌మెంటులో రిట్రెంచ్‌మెంట్ తప్పదు. సో, క్రిమినల్స్‌కీ పోలీస్‌కీ అవినాభావ సంబంధం, అనుబంధం ఉన్నాయన్నమాట!"

అంత సింపుల్ లాజికల్ తన తాటికాయంత బుర్రకు తట్టనందుకు విస్తుపోయాడు ఎ.సి.పి. అంతలోనే మరో సందేహం కలిగిందతనికి. "క్యాపిటల్‌లోని క్రిమినల్స్ అందరికీ పోలీస్ బెల్లీస్ పైన హఠాత్తుగా అంత ప్రేమ పుట్టుకొచ్చింది ఎందుకంటార్సార్?" అనడిగాడు.

"ప్రేమా... మై ఫుట్!" పళ్లు కొరికాడు డి.జి.పి.

"బొజ్జలున్న పోలీసులు వేగంగా పరుగెత్తలేరు. కనుక నేరస్తులు సులువుగా తప్పించుకునే అవకాశముంటుంది. పోలీస్ బొజ్జల మీద వారు చూపే అభిమానం వెనుకనున్న చిదంబర రహస్యం ఇదే!".

"రియల్లీ సార్...!?" ఎ.సి.పి. కళ్లు విభ్రాంతితో వెడల్పయ్యాయి.

"సరే, సరే. అనక తీరిగ్గా కూర్చుని ఆశ్చర్యపోదువుగాని, బయట ఇంకెవరో వెయిట్ చేస్తున్నట్టున్నారు చూడు" అన్నాడు డి.జి.పి.

"ఎస్సార్. చివరగా మరో చిన్న సందేహం సార్!" అన్నాడు ఎ.సి.పి. మళ్లీ.

ఏమిటన్నట్టు ఉరిమి చూసాడు డి.జి.పి.

"ఆ బెల్లీ ఆర్డర్ ఎప్పట్నుంచి అమలులోకి వస్తుంది సార్?" కుతూహలంగా అడిగాడు ఎ.సి.పి.

అతని వంక పిచ్చోణ్ణి చూసినట్టు చూసాడు డి.జి.పి.- "దాన్ని అమలు జరుపుతామని ఎవరన్నారు?"

షాక్ తిన్నాడు ఎ.సి.పి. - "వ్వాంట్ - సార్....?!"

"అలాంటి ఆర్డర్స్ జారీ చేయడానికే గాని అమలు జరపడానిక్కాదు!"

"ఆ...!?" నోరు వెళ్లబెట్టాడు ఎ.సి.పి.

చిరాగ్గా చూసాడు డి.జి.పి. "షడప్, యూ బ్లడీ ఫూల్! నీకు బుర్ర లేదు!" కోపంగా అరిచాడు.

ఎటెంషన్‌లోకి వచ్చేసి శాల్యూట్ చేసాడు ఎ.సి.పి. - "ఎస్సార్! అందుకే పోలీసు అయ్యాను సార్!"

"ఓకె, ఓకె... గెట్ లాస్ట్!" అని డి.జి.పి. అరవడంతో మరో శాల్యూట్ పడేసి హడావుడిగా బయటకు పరుగెత్తాడు ఎ.సి.పి.

***(ఆ మధ్య ఢిల్లీ పోలీస్ జారీ చేసిన ఆర్డర్ గురించి చదివాక సరదాగా నవ్వుకోవడానికి వ్రాసిన కథ ఇది. ఎవరినీ కించపరిచే ఉద్దేశ్యంతో రాసింది కాదని మనవి. - రచయిత)***

## కథలు రాయాలని వుందా?

**నూతన కథారచయిత(త్రు)లకు చక్కని అవకాశం. రచయితగా మీ ప్రతిభా పాటవాన్ని పెంపొందించుకోండి.**

**ఉత్తమ కథకు రూ. 250/- బహుమతి.**

క్రింద ఇచ్చిన అంశం ఆధారంగా, రెండు లేదా మూడు అరఠావులకు (ఒకవైపున) మించకుండా చక్కని కథను రాసి పంపించండి. కథ ఎటువంటి పరిస్థితులలోనూ మూడు అరఠావులకు మించరాదు. కథ స్వయంగా ఊహించి రాయాలి. లేదా ఏదైనా వార్తాపత్రికలోని 'వార్త' ఆధారంగా కూడా కథను అల్లవచ్చు.

ఇంతకుముందు ప్రచురించిన కథలను అనుకరించడం, కాపీ కొట్టడం చేయకూడదు. కథతోపాటు రచన నా స్వంతమేనన్న హామీ పత్రం జతపర్చాలి.

మీరు రాసే కథ మొదటిపేజీ లేదా చివరిపేజీ వెనక మీ పూర్తి చిరునామా (పోస్టల్ అడ్రస్) రాయడం మరవరాదు.

సెలక్టుకాని రచనలు తిప్పి పంపడం జరగదు. ఈ పత్రిక విడుదలయిన వారంలోగా కథ మాకు అందేలా పంపాలి.

మాకు వచ్చిన కథల్లో వారానికి ఒక ఉత్తమకథను ఎన్నిక చేసి ప్రియదత్త వారపత్రికలో ప్రచురిస్తాము.

ఈ ప్రచురించిన కథకు రూ. 250/- పారితోషికంగా

**ప్రముఖ వాస్తుశాస్త్ర నిపుణులు, స్వర్ణకంకణ గ్రహీత, వృక్షమిత్ర, గృహసంస్కర్త**

**శ్రీ గౌరు తిరుపతిరెడ్డిగారు ఎం.ఓ.ద్వారా రచయితకు అందజేస్తారు.**

వారం వారం ఇటువంటి రచన ఒకటి ప్రచురించడం జరుగుతుంది. మీ కథను 'అభ్యుదయం' శీర్షికకు ఎడిటర్ ప్రియదత్త సచిత్రవారపత్రిక, 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నై - 600 004 చిరునామాకు పంపాలి. కవరుమీద 'అభ్యుదయం శీర్షిక'కు అని రాయడం మరవకండి.

- ఎడిటర్

**'బ్రతుకు బుగ్గిచేసిన సారా'** అన్న అంశం ప్రాతిపదికగా రచన చేయాలి.